# క్రికెట్

SPORTS




తెలుగులో మొట్టమొదటిసారిగా వెలువడిన
కంప్లీట్ గేమ్ అండ్ లేటెస్ట్ రూల్స్ బుక్

నడమల గంగాధర రెడ్డి

# క్రికెట్

## కంప్లీట్ గేమ్ అండ్ లేటెస్ట్ రూల్స్ బుక్




నడమల గంగాధర రెడ్డి
రాయలసీమ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్
ప్రొద్దుటూరు - 516 362

**నవరత్న బుక్ హౌస్**

**రహిమాన్ వీది, అరండల్ పేట, విజయవాడ - 520 002**

**క్రికెట్ కంప్లీట్ గేమ్ అండ్ లేటెస్ట్ రూల్స్ బుక్**

సంకలన కర్త

**నడమల గంగాధరరెడ్డి**

ప్రచురణ హక్కులు

**నవరత్న బుక్ హౌస్**

విజయవాడ

టైప్ సెట్టింగ్

**గుడ్‌న్యూస్ గ్రాఫిక్స్,**

విజయవాడ-520002.

వెల 70-00

ప్రింటర్స్

**శ్రీ చైతన్య ఆఫ్‌సెట్ ప్రింటర్స్**

విజయవాడ-2

# కృతజ్ఞతాభివందనములు



దేశానికి రత్నాంల్లాంటి వ్యాయామ ఉపాధ్యాయులను అందచేస్తున్నటువంటి రాయలసీమ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ వ్యవస్థాపకులు,వైద్యులు,అడ్వకేట్, కార్మికనాయకులు, రాజకీయవేత్త, మరియు ప్రముఖ సాహితీవేత్త

శ్రీ.డా॥యం.వి.రమణారెడ్డి గారికి





**రాయలసీమ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్**

సెక్రటరీ శ్రీసి.రామ సుధాకరరెడ్డిగారికి ప్రిన్సిపాల్ డా॥బి. రవిశంకర్ గారికి



**గేమ్ అడ్వైజర్, శ్రీ పి.మధుసూదన బాబు గారికి**

యన్.ఐ.యస్.సర్టిఫికెట్ ఇన్ క్రికెట్

ఇతర అధ్యాపక సిబ్బందికి, విద్యార్థులకు, మరియు మంచి ఫోటోగ్రఫీ సహకారం అందచేసిన వ్యాయామ విద్య పరిశోధకులు శ్రీ పి.రాజసింహ గారికి

**రచయిత సర్వదా కృతజ్ఞుడు**

RAYALASEEMA COLLEGE OF PHYSICAL EDUCATION
Rayavaram,PRODDATUR-516 360
KADAPA (DIST), ANDHRA PRADESH

NADAMALA GANGADHARA REDDY
M.Sc.,B.Ed.,M.L.I.Sc.,
Sr.Lecturer in Library science

PRODDATUR
Date: 12-05-'08

# ముందుమాట



ఆంధ్రప్రదేశ్ క్రీడల్లో మరిన్ని మెరుగైన విజయాలను సాధించి త్వరితగతిన క్రీడాంధ్రప్రదేశ్‌గా అవతరించాలంటే , ప్రస్తుతం విద్యార్థులకు మరియు యువతకు మన మాతృభాషయైన తెలుగులో వివిధ క్రీడలను గురించిన క్రీడాసమాచారాన్ని సరళంగాను మరియు వ్యవహారిక భాషలో వివరించి చెప్పే క్రీడాపుస్తకాల యొక్క ఆవశ్యకత ఎంతైనావుంది. ఇవి ప్రజలకు ఆట గురించి తెలిసేలా చేసి క్రీడలపై అభిలాషను , ఆసక్తి కలిగించి క్రీడలను చూసేవిధంగా మరియు ఆడే విధంగా ప్రోత్సహిస్తాయి.

ప్రస్తుత పుస్తకంలో క్రికెట్ క్రీడ యొక్క చరిత్ర, ఫీల్డ్ కొలతలు, స్కిల్స్, నియమ,నిబంధనలను, ప్రముఖ క్రీడాకారులను మరియు టోర్నమెంట్స్ గురించిన విలువైన సమాచారాన్నంతయు తెలుగులో క్షుణ్ణంగా వివరించడమైనది. కావున ఈ పుస్తకం విద్యార్థులలో మరియు యువతలో క్రికెట్ క్రీడపై ఆసక్తిని, ప్రోత్సాహాన్ని, మరియు అవగాహనను కల్పించి ఆంధ్రప్రదేశ్‌లో కబాడీ క్రీడాభివృద్ధికి తోడ్పడగలదని భావిస్తున్నాను. క్రికెట్ క్రీడాకారులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు, క్రీడా ఔత్సాహికులకు, పాఠశాల విద్యార్థులకు, శిక్షకులకు మరియు నిర్వాహకులకు ఈ పుస్తకం ఉపయోగపడగలదని ఆశిస్తూ.....క్రీడాభివందనములతో..

(నడమల గంగాధర రెడ్డి)

# విషయసూచిక
# (CONTENTS)

1. క్రికెట్ ఆట చరిత్ర
(History of Cricket)
2. భారతదేశంలో క్రికెట్ ఆట అభివృద్ధి
(Development of Cricket in India)
బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా
( Board of control for cricket in India)
రంజీ ట్రోఫీ ప్రారంభం
( Origin of Ranji trophy )
దులీప్ ట్రోఫీ ప్రారంభం
( Origin of Duleep trophy )
టెస్ట్ క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభం
( Origin of Test cricket matches )
వన్‌డే క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభం
( Origin of One day cricket matches )
20ట్వంటీ క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభం
( Origin of 20 Twenty cricket matches )
3. క్రికెట్ ఆట ఆడు విధానం
(How to Play cricket)
4.క్రికెట్ క్రీడాకరుని దుస్తులు
( Player's Dress )
5. గుర్తుంచుకోవలసిన ముఖ్యాంశాలు
(Points to remember)

6. క్రికెట్ ఆట యొక్క నియమ, నిబంధనలు

పదజాలం

(Game Terminology)

ఆట నియమాలు

(Rules of Play)

అంపైర్ సిగ్నల్స్

(Umpire signals)

స్కోర్ షీట్

(Cricket score sheet)

7. క్రికెట్ స్కిల్స్

( Cricket skills )

8. టెస్ట్ క్రికెట్ మ్యాచ్ నిబంధనలు

( Rules for Test Cricket matches )

9.వన్డే మ్యాచ్ క్రికెట్ నిబంధనలు

( Rules for One day Cricket matches)

10.ట్వంటీ20 క్రికెట్ మ్యాచ్ నిబంధనలు

( Rules for 20Twenty Cricket matches)

11. జాతీయ,అంతర్జాతీయ క్రికెట్ టోర్నమెంట్‌లు–విశేషాలు

(International and National Cricket Tournments)

12. ప్రముఖ క్రికెట్ క్రీడాకారులు–అవార్డులు

( Famous Cricket players & Awards )

13.జాతీయ – అంతర్జాతీయ అసోసియేషన్స్

(National & International Organizations)

# 1. క్రికెట్ చరిత్ర (History Of Cricket)

క్రికెట్ పుట్టుక గురించి రకరకాల వాదనలు ఉన్నాయి. అందులో మొదటి వాదన ప్రకారం, క్రికెట్ ప్రాచీన భారత ఉపఖండపు క్రీడ అని, అప్పట్లో ప్రజలు ఆడినటువంటి 'బ్యాట్ అండ్ బాల్' క్రీడే తర్వాత వర్తకుల ద్వారా పర్షియా గుండా యురోప్‌కు వ్యాప్తి చెంది ఇంగ్లాండ్ నందు క్రికెట్‌గా అభివృద్ధి చెందినదిగా చెప్తారు. మరికొందరు క్రీ.శ. 13వ శతాబ్ధపుకాలంలో ఇంగ్లాండ్‌లోని కెంట్ ప్రాంతములో ప్రజలు క్రికెట్ ఆడేవారని చరిత్రకారులు తెలుపుతున్నారు. క్రికెట్ అనే పేరు క్రైసి (Cryce) అను పదం నుండి ఉద్భవించిందని, దీని అర్థం వంకర కర్ర (Crutch). మరికొందరు ఇంగ్లాండ్ నందు పదుహేను శతాబ్ధం నుండి ప్రజలు ఆడే స్టూల్‌బాల్ (Stool ball) అనే ఆటే తర్వాత క్రికెట్‌గా మారిందని కూడా అభిప్రాయపడుతున్నారు.

17వ శతాబ్ధి ప్రారంభం వరకు క్రికెట్ చిన్నపిల్లలు మాత్రమే ఆడే క్రీడగా ఉండేది. తర్వాత పెద్దలు కూడా ఆడటం యొదలు పెట్టారు. 1744 సం॥లో లండన్ క్రికెట్ క్లబ్ వారు మొదటిసారిగా క్రికెట్‌కు రూల్స్‌ను వ్రాశారు. అప్పట్లో ఈ తరహ క్రికెట్ ఉన్నత వర్గాల ప్రజలు మరియు రాజకుటుంబాల వారికి మాత్రమే పరిమితమైవుండేది. తర్వాత కాలంలో అన్ని రకాల ప్రజలు, వయస్సుల వారు క్రికెట్‌ను ఆడటం మొదలుపెట్టారు. మొదట్లో వికెట్‌పై రెండు స్టంప్స్ మరియు ఒక బెయిల్ మాత్రమే వుండేవి. బౌలర్ బాల్‌ను దొర్లించేవాడు. 1774 సం॥లో బౌలర్ ఒక పిచ్ పడేలా బౌలింగ్ చెయ్యాలనే నిబంధన అమలులోకి వచ్చింది. 1777 సం॥లో మూడవ స్టంప్‌ను ఏర్పాటుచేశారు.

1787 సం॥లో లండన్ నందు లార్డ్స్ మైదానంలో మెల్‌బోర్న్ క్రికెట్ క్లబ్ ప్రారంభమైయింది. ప్రస్తుతం ఈ క్లబ్ మాత్రమే మారుతున్న కాలానికి అనుగునంగా క్రికెట్‌కు కావలసిన నియమ,నిబంధనలను రూపొందిస్తూ అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతలను సంపాదించింది. ఈ విధంగా ఇంగ్లాండ్ నందు ప్రజాధరణ పొందిన క్రికెట్ తమ ఏలబడిలో వున్న




## విలియం గిల్‌బర్ట్ గ్రేస్

## (1848–1915)

వృత్తిరిత్యా డాక్టర్ అయినప్పటికి క్రికెట్‌లో అద్భుతమైన ఆటతీరును ప్రధర్శించి క్రికెట్‌కు మంచి ప్రజాధరణ కలిగించిన ఇంగ్లీషు క్రికెటర్.ప్రస్తుతం వాడుకలో వున్న బ్యాటింగ్ స్కిల్స్ ఇతను వాడినటువంటివే.అందరు ఇతనిని **క్రికెట్ పితామహుడు** అని పిలుస్తారు.

దేశాలకు కూడా ప్రాకింది. దీనితో 1909 సం॥లో కామన్‌వెల్త్ దేశాల మధ్య క్రికెట్ అభివృద్ధికై ఇంపీరియల్ క్రికెట్ కాన్ఫరెన్స్ ఏర్పడినది. భారతదేశం 1926 సం॥లో ఐ.సి.సిలో సభ్యత్వం పొందింది. తర్వాత క్రికెట్ అంతర్జాతీయంగా ప్రాముఖ్యతను సంతరించుకోవటంతో ఇతర దేశాలకు కూడా క్రికెట్ పోటీలలో పాల్గొనే అవకాశం కల్పించేందుకు వీలుగా 1956సం॥లో ఇంపీరియల్ క్రికెట్ కాన్ఫరెన్స్ కాస్త ఇంటర్నేషనల్ క్రికెట్ కాన్ఫరెన్స్ గా మార్పు చెందింది. ప్రస్తుతం ఇందులో దాదాపు వంద దేశాలు సభ్యత్వంను పొందివున్నాయి. ప్రస్తుతం (2008 సం॥) ఐ.సి.సి.కి చీఫ్ ఎక్జిక్యూటివ్‌గా హరూన్ లోర్గాట్, ప్రెసిడెంట్‌గా డేవిడ్ మోర్గాన్ లు వ్యవహరిస్తున్నారు. ఐ.సి.సి ప్రధాన కార్యాలయం దుబాయ్‌లో ఉంది.

International
Cricket Council

**ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ యొక్క లోగో**



ఐ.సి.సి. ప్రెసిడెంట్
డేవిడ్ మోర్గాన్



ఐ.సి.సి. చీఫ్ ఎక్సిక్యూటివ్
హరూన్ లోర్గాట్

## వికెట్ స్టెంప్స్ ఆవిర్భావం

ప్రారంభంలో క్రికెట్ నందు రెండే స్టెంప్స్ వుండేవి. వాటిపైన ఒక బెయిల్ వుండేది. 1775 ప్రాంతంలో మూడు స్టెంప్స్‌లు వాడటం ప్రారంభించారు. తర్వాత 1786 నండి రెండు బెయిల్స్ మూడు స్టెంప్స్‌ల విధానం అమలులోనికి వచ్చినది.

## క్రికెట్ బ్యాట్ ఆవిర్భావం

తొలుత క్రికెట్ బ్యాట్ హాకీ స్టిక్‌ను పోలివుండేది. తర్వాత హాంబుల్డన్ క్లబ్ వారు ప్రస్తుతం ఉపయోగిస్తున్న బ్యాట్‌ను ఉపయోగించడం ప్రారంభించారు.

## ఓవర్‌ల ఆవిర్భావం

క్రికెట్‌లో పూర్వం ఓవర్‌కు నాలుగు బంతులు వేసేవారు.దీనిని 1889లో ఓవర్‌కు అయిదు బంతులుగా మార్పు చేశారు. తర్వాత 1900లో ఓవర్‌కు ఆరు బంతులను వేయు పద్ధతి అమలులోనికి వచ్చింది. 1922 నుంచి 1939 వరకు ఓవర్‌కు ఎనిమిది బంతులు వేయు పద్ధతి అప్పట్లో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సౌత్ ఆఫ్రికా, మరియు ఇంగ్లాండ్ దేశాలలో వుండేది. రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం క్రికెట్‌లో మళ్ళీ ఓవర్‌కు ఆరు బంతుల నిబంధన అమలులోనికి తెచ్చారు.ప్రస్తుతం అదే నియమం కొనసాగింపబడుతూవుంది.



**క్రికెట్ బ్యాట్ పరిణామ క్రమం- ఫోటో**

# 2. భారతదేశంలో క్రికెట్ అభివృద్ధి

భారతదేశం బ్రిటీష్ పాలనలో ఉన్నప్పుడు ఇక్కడి ప్రజలు క్రికెట్‌ను ఆడటం ప్రారంభించారు. ఈ ఆటకు ఈస్ట్ ఇండియా కంపెనీ గుర్తింపు లభించడంతో 1792 సం॥లో మొదటి క్రికెట్ క్లబ్ కలకత్తాలో ఏర్పాటు అయ్యింది. 1804 సం॥లో ఈటన్స్, రెస్ట్ ఆఫ్ కలకత్తా జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్‌లు కూడా జరిగాయి. వీటిలో వ్యాన్ సిట్టర్ట్ భారతదేశం తరుపున ఆడి సెంచరీ కూడా నమోదు చేశాడు.

బొంబాయి నగరంలోని పార్శీలు 1848 సం॥లో ఓరియంటల్ పెర్సి క్లబ్ మరియు బారినెట్ అనే క్రికెట్ క్లబ్‌లను స్థాపించి క్రికెట్‌ను మంచి ప్రాచుర్యంలోనికి తీసుకొని వచ్చారు. వీరు రెండు సార్లు ఇంగ్లాండ్ టూర్‌కి వెళ్ళారు. వీరితో పాటు ముంబాయికి గవర్నర్‌గా పనిచేసిన లార్డ్ హారిస్ స్వతహాగా తను ఒక గొప్ప క్రికెటర్ కావడంతో ముంబాయిలో, పూణాలలో క్రికెట్ అభివృద్ధికి పాటుపడ్డాడు. ఇతని సహకారంతోనే 1892లో పారిస్-ప్రెసిడెన్సీ క్రికెట్ పోటీలు జరిగాయి.

బ్రిటీష్ ఏలుబడిలో వుండే దేశాల మధ్య క్రికెట్ పోటీలకు వీలుగా వుండే విధంగా 1909లో ఇంపీరియల్ క్రికెట్ కాన్ఫరెన్స్ ఏర్పడినది. దీనితో 1926 సం॥లో భారతదేశం ఐ.సి.సి. నందు సభ్యత్వం తీసుకొన్నది.

## భారతీయ క్రికెట్ కంట్రోల్ బోర్డ్ (బి.సి.సి.ఐ)

భారతదేశంలో క్రికెట్ అభివృద్ధి, నిర్వహణ పర్యవేక్షణ కొరకు 1927 లో బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా అను సంస్థ స్థాపించబడినది. దీనికి తొలి అధ్యక్షులుగా యం.ఇ. గ్రోవర్ అను బ్రిటీష్ అధికారి పనిచేశాడు. ఈ బోర్డ్ ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాలలో క్రికెట్ అసోషియేషన్‌లు ఏర్పడ్డాయి. ప్రస్తుతం శరద్‌పవర్ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. దీని ప్రధాన కార్యాలయం బొంబాయిలో వున్నది. 1996వ సంవత్సరంలో బి.సి.సి.ఐ. భారతదేశంలో వరల్డ్ కప్‌ను శ్రీలంక మరియు పాకిస్తాన్‌లతో కలసి సంయుక్తంగా నిర్వహించింది.

## రంజీట్రోఫీ ఆవిర్భావం

మహారాజా రంజిత్‌సింగ్ అఫ్ నవనగర్ (1872-1933) అను ప్రముఖ క్రికెట్ ప్లేయర్ యొక్క జ్ఞాపకార్థంగా ఈ ట్రోఫీని ఇండియాలో 1934లో ఇంటర్ స్టేట్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహిస్తున్నారు. అయితే ఇతను ఇంగ్లాండ్ టీంలో ప్లేయర్‌గా వుండి ఇంగ్లాండ్ తరుపున క్రికెట్‌ను ఆడిన భారతీయుడు కావడం విశేషం. ఈ ట్రోఫీని ఎక్కువ సార్లు బొంబాయి టీం గెలుచుకొన్నది. ప్రస్తుతం ఈ ట్రోఫీని 'చార్మినార్ చాలెంజర్ ఛాంపియన్ షిప్ ఫర్ రంజీట్రోఫీ'గా పిలువబడుతున్నది.

## దులీప్ ట్రోఫీ ఆవిర్భావం

దులీప్‌సింగ్ (1905-1959) అను ప్రముఖ క్రికెట్ ప్లేయర్ యొక్క జ్ఞాపకార్థంగా ఈ ట్రోఫీని ఇండియాలో 1961 సం॥ నుంచి జోనల్ పద్ధతిలో నేషనల్ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహిస్తున్నారు. అయితే ఇతను ఇంగ్లాండ్‌కు ఇంగ్లాండ్ తరుపున క్రికెట్‌ను ఆడిన భారతీయుడు కావడం విశేషం. ఇతడికి రంజిత్‌సింగ్ అంకుల్ కావడం గమనించ దగ్గవిషయం.


మహారాజా రంజిత్ సింగ్


దులీప్ సింగ్

## టెస్ట్ మ్యాచ్ క్రికెట్ ప్రారంభం(Origin of Test Matches)

1877 మార్చిలోఇంగ్లాండ్ క్రికెట్ టీం ఆస్ట్రేలియాలో పర్యటించి ఆస్ట్రేలియా క్రికెట్ టీంతో అధికారికంగా మొదటి టెస్ట్ మ్యాచ్‌లను ఆడింది. తర్వాత సంవత్సరం ఇంగ్లాండ్‌లో పర్యటించి ఆడిన క్రికెట్‌మ్యాచ్‌కు మంచి ఆధరణ లభించింది. వీటిలో భాగంగానే యాసిస్ మ్యాచ్‌లు ప్రారంభమయ్యాయి. 1889లో సౌత్ ఆఫ్రికా మూడవ టెస్ట్ క్రికెట్ దేశం అయ్యింది. 1909లో ఇంపీరియల్ క్రికెట్ కాన్ఫరెన్స్ ఏర్పడే సమయానికి ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, సౌత్ ఆఫ్రికాలు మాత్రమే టెస్ట్ మ్యాచ్‌లు ఆడేవి. 1932 –33 ఇంగ్లాండ్ బౌలర్ డగ్లాస్ జార్డైన్ యొక్క బాడీలైన్ బౌలింగ్ ఇంగ్లాండ్ క్రికెట్‌కు కొంత అప్రతిష్ట తెచ్చింది. తర్వాత రెండవ ప్రపంచ యుద్ధం ముందరగా భారతదేశం, వెస్ట్ ఇండీస్, న్యూజిలాండ్ దేశాలు చేరాయి. భారత్ మొదటి టెస్ట్‌మ్యాచ్‌లను ఇంగ్లాండ్‌పై ఇంగ్లాండ్‌లోని లార్డ్స్ మైదానంలో 1932లో ఆడింది.

యుద్ధం అనంతరం పాకిస్థాన్, శ్రీలంక, జింబాబ్వే, బాంగ్లాదేశ్‌లు టెస్ట్ హోదాను పొందాయి. టెస్ట్ మ్యాచ్‌లు 5 రోజులపాటు జరగడం, ఎక్కువ మ్యాచ్‌లు డ్రాగా ముగుస్తుండటం, ఎటువంటి ఉత్కంఠ లేకపోవటంతో ప్రేక్షకుల ఆధరణ తగ్గటం వంటి పరిణామాలు వన్డే మ్యాచ్ నిర్వహణకు దారితీసాయి.

## వన్డే మ్యాచ్‌లు ప్రారంభం (Origin of One day matches)

మొదటిసారిగా 1963లో అధికారికంగా జిల్లెట్ కప్‌తో రెండు జట్ల మధ్య పరిమిత ఓవర్లతో వన్డేమ్యాచ్ పోటీలు జరగడం ప్రారంభమయ్యాయి. మొదటి అంతర్జాతీయ వన్డే క్రికెట్ మ్యాచ్ 1971లో ఇంగ్లాండ్‌లోని మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగింది. భారత్ 1974లో లీడ్స్‌లో ఇంగ్లాండ్‌తో మొదటి వన్డే ఆడింది. వన్డేల యందు ప్రజలు చూపిస్తున్న ప్రజాధరణను గమనించిన అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ 1975లో పరిమిత ఓవర్లతో మొదటి ప్రపంచ కప్‌ను నిర్వహించింది. అలాగే వన్డే మ్యాచ్‌లు మరియు వన్డే ప్రపంచ కప్‌లు ప్రారంభమయ్యాయి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Cricket**

* * *